# సిబిఐటీలో పాఠ్యప్రణాళిక మార్పులు మరియు ఉపాధి సామర్థ్యం పై జాతీయ స్థాయి సదస్సు విజయవంతంగా నిర్వహణ

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న స్వయం ప్రతిపత్తి కలిగిన చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో "ఉన్నత విద్యా సంస్థల్లో ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పాఠ్యప్రణాళిక మార్పులు" అనే అంశంపై జాతీయ స్థాయి ఒక్కరోజు సదస్సు ను 2026 జనవరి 8న సిబిఐటి అసెంబ్లీ హాలులో విజయవంతంగా నిర్వహించారు. బోధనా వర్గం యొక్క నూతన పాఠ్య నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య సంస్కరణలపై సార్థక చర్చకు వేదిక కల్పించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి సుమారు 400 మంది అధ్యాపకులు, అకడమిక్ అడ్మినిస్ట్రేటర్లు, పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులు పాల్గొనడం ద్వారా ఈ అంశానికి ఉన్న జాతీయ ప్రాధాన్యత ప్రతిఫలించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ డా. సంధ్య చింతల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె తన కీలక ప్రసంగంలో విద్య మరియు పరిశ్రమ ఒకే నాణానికి రెండు వైపులని పేర్కొంటూ, జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ మూడు ముఖ్యాంశాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. అవి హరిత మార్పు, సాంకేతికత మరియు ఆర్థిక దృక్కోణం అని తెలిపారు. అలాగే డిజిటల్ మార్పుల ద్వారా ఏర్పడుతున్న కొత్త అవకాశాలు, భవిష్యత్ పనితీరుకు సంబంధించిన అంశాలపై విశ్లేషణ చేస్తూ, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలను పునర్నిర్మించాల్సిన అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం సిబిఐటి అధ్యక్షులు శ్రీ ఎన్. సుభాష్ గారి మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. వైస్-ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొఫెసర్ కె. కృష్ణవేణి గారు కన్వీనర్‌గా వ్యవహరించగా, డైరెక్టర్అకడమిక్స్ ప్రొఫెసర్ పి. ప్రభాకర్ రెడ్డి గారు మరియు ఈఈఈ విభాగానికి చెందిన డా. ఎన్. వసంత గౌరి గారు సమన్వయకర్తలుగా, వివిధ విభాగాల సహ-సమన్వయకర్తల సహకారంతో ఈ కాన్‌క్లేవ్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఉదయం జరిగిన కార్యక్రమంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ కు చెందిన ప్రొఫెసర్ ఎం. సాయి బాబా గారు, ఎన్ ఈ పి 2020 ఏ 6 సిఫార్సులు మరియు విద్యా సంస్కరణల కోసం అమలుకరణ వ్యూహాలు అనే అంశంపై విశదీకరించారు. అలాగే పర్సిస్టెంట్ సిస్టమ్స్ కు చెందిన మిస్టర్ ప్రసాద్ చేత్లూరి గారు, ఎ ఐ ఆధారిత అనుభవాత్మక అభ్యాసం ద్వారా ఉపాధి సామర్థ్యం ఎలా పెంపొందించవచ్చో వివరించారు. ఈ సెషన్‌ను ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగానికి చెందిన డా. ప్రతిమ గారు సమర్థవంతంగా మోడరేట్ చేయడంతో పాల్గొన్న వారితో చురుకైన పరస్పర చర్చ జరిగింది. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్‌యూసీఈఎస్ ప్రిన్సిపాల్ మరియు సీనియర్ ప్రొఫెసర్ డా. ఎస్. విశ్వనాధ రాజు గారు, అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ మరియు సామర్థ్య ఆధారిత



పాఠ్యప్రణాళికలు అనే అంశంపై ప్రసంగిస్తూ, ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఎంట్రీఎగ్జిట్ విధానం ప్రాముఖ్యతను వివరించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ కు చెందిన ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డా. రామ కొండపల్లి గారు, తరగతి బోధనలో ఉపయోగించదగిన విభిన్న డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై అవగాహన కల్పించారు.డీఆర్‌డీఓ మాజీ డైరెక్టర్ జనరల్ డా. వై. శ్రీనివాస రావు గారు, ఎ ఐ సమగ్రతతో కూడిన నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమవిద్యాసంస్థల భాగస్వామ్య నమూనాలు మరియు అనుభవాత్మక పాఠ్య రూపకల్పన అంశాలపై ప్రసంగిస్తూ, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ప్రాధాన్యతను నొక్కి చెప్పారు.ఈ సదస్సు లో ప్రశ్న ఆధారిత చర్చలు విజయవంతంగా ముగియగా, పాఠ్యప్రణాళిక నవీనత, బోధనా నాణ్యత, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న విద్యార్థుల అభివృద్ధి పట్ల సిబిఐటి నిబద్ధతను మరింత బలపరిచింది.

# యువతకు క్రీడా పోటీలు ఆదర్శనీయం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు**
**క్రీడా పోటీలకు ఆహ్వానం**
**సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి**

గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)

యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పేర్కొన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు మాజీ మంత్రి హరీశ్ రావును కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, యువతలో ఆత్మవిశ్వాసం, జట్టు భావన, ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలకు ప్రాధాన్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా సిజిఆర్ ట్రస్ట్ యువత కోసం క్రీడా పోటీలను



నిర్వహించడం ఆదర్శనీయమని అభినందించారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. 12వ తేదీ కార్యక్రమానికి హాజరై విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిన్నారం వెంకటేష్ గౌడ్, కుమార్ గౌడ్,సంతోష్ రెడ్డి, ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రషర్ తో పర్యావరణానికి ముప్పు, రహదారులపై ప్రమాదాలు

- మండలంలోని స్టోన్ క్రషర్‌ల పై చర్యలేవి?
- ఇంత జరుగుతున్నా అటువైపు చూడని అధికారులు.
- అధికారుల నిర్లక్ష్య వైఖరిపై అనుమానాలు?

సంగెం(శుభోదయం న్యూస్):

మండలంలోని పలు గ్రామాల పరిధిలో స్టోన్ క్రషర్ ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా విస్మరించి అక్రమంగా కొనసాగుతోంది. మంజూరైన అనుమతులకు మించి కొండలను నియంత్రణలేకుండా తవ్వి పిండేస్తూ అటవీ ప్రాంతాన్ని నాశనం చేస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిత్యం బాంబులు ఉపయోగించి గుట్టలను పేల్చడం, భారీ యంత్రాల భీకర శబ్దాల కారణంగా అటవీ ప్రాంతంలోని పశుపక్షాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. క్రషర్‌కు సంబంధించిన భారీ లారీలు, టిప్పర్లు నిరంతరం గ్రామ రహదారులపై దూసుకుపోతుండటంతో రోడ్డు ప్రమాదాల ముప్పు పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేగంగా వెళ్లే వాహనాల వల్ల పాదచారులు, పాఠశాల విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు ప్రాణభయంతో ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రషర్ కార్యకలాపాల వల్ల చుట్టుపక్కల తండాలు, గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతూ తీవ్ర భయాందోళనలో జీవిస్తున్నారు. బాంబు పేలుళ్లతో ఇళ్లకు పగుళ్లు వస్తుండగా, దుమ్ము ధూళి కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, అండదండలే ఈ అక్రమ దందాకు కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## మామిడి కుటుంబానికి 75కిలోల రైస్ ను అందజేసిన టివైజెఏ జిల్లా నాయకులు

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

గోదావరిఖని పట్టణంలో డిసెంబర్30 రోజున మామిడి కుమార్, సత్యం గార్ల తండ్రి రాయలింగు స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసి యేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున గురువారం రోజున రాయలింగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపాన్ని తెలపడం జరిగింది. వారి కుటుంబానికి 75 కిలోల రైసు ఐదు లీటర్ల నూనె టీ వై జే ఏ ఉమ్మడి జిల్లా నుండి మన యాదవ సోదరులకు మన వంతు చిన్న సహాయంగా అందజేయడంజరిగింది జిల్లా బాధ్యులు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని,ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుండేటి సతీష్ యాదవ్, కార్యదర్శి కాల్వ రమేష్ యాదవ్, సహాయ కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్, జిల్లా బాధ్యులు అనిల్ యాదవ్, మేకల సంతోష్ యాదవ్, మిక్కిలి నేని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తిరుమలగిరి ఆర్‌టీఓ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

తెలంగాణ స్టేట్ బ్యూరో,
దొమ్మాటి శివ కుమార్(శుభోదయం న్యూస్):




జనవరి 8:రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో తిరుమలగిరి ఆర్‌టీఓ ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రత నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌టీఓ సాయిచరణ్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కలిగితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రత సందేశాన్ని తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు ఎం. యెరిస్వా మి, జైచందర్, ఎంవీఐ నేహా, నరసింహస్వామి, బోయిన్ పల్లి పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

## కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సిహెచ్. ప్రవళిక

పెద్దపల్లి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కన్నాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ను సిహెచ్ ప్రవళిక మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని వచ్చిన మెడికల్ ఆఫీసర్లకు సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మధుకర్ మరియు ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్లు పుష్ప, నవీన, పద్మ పాల్గొన్నారు.

## జిన్నారం మున్సిపాలిటీలో గులాబీ జెండా ఏగరేస్తాం

**మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు**


జిన్నారం (శుభోదయం న్యూస్):



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో సొలక్ పల్లి గ్రామానికి చెందిన దాసరి విజయ భాస్కర్ రెడ్డి, ఎంబరీ మహేష్,నర్సింలు, తదితరులు హరీష్ రావు సమక్షంలో బి ఆర్ స్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ సీజీర్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ స్ పార్టీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, పరమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, సుధాకర్ యాదవ్, బిక్షపతి యాదవ్, పండు గౌడ్, భాస్కర్, నరేష్,నర్సింలు,శివరాజ్, కృష్ణ, నరేందర్, శ్రీధర్ గౌడ్, బోజి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భ్రమేందర్ గౌడ్, రామకృష్ణ, అంజి గౌడ్, భీమ్ రావు, మంద రమేష్, పూజారి రాజు, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సారపాక 15వ వార్డులో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం, (శుభోదయం న్యూస్):



బూర్గంపాడు మండలం మేజర్ గ్రామపంచాయతీ 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో భాగంగా సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ 15వర్డ్ మెంబర్ ఐన కళ్యాణి గారి ఆధ్వర్యంలో ఐకెపి ఖూూ వసంత గారి ఇంటివద్ద 15వర్డ్ మహిళకు చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సారపాక సర్పంచ్ కిషోర్ నాయక్ గారు 15వర్డ్ మెంబర్ కళ్యాణి గారు , 2వర్డ్ మెంబెర్ అయిన మువ్వ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్ట్ నాయకులు వరాల వేణు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**గాదిరాజు ప్రకాశరాజు రమాదేవి దంపతుల సహకారం తో**

మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలోని పలువురు వృద్ధులు, ఏ ఆధారం లేని అభాగ్యులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యం గా ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్ ప్రచారకార్యదర్శి గుగ్గరి మహేష్ సభ్యులు కన్నెబొయిన సంతోష్ పానేం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన కాకతీయ యూనివర్సిటీ ఎస్ఐ శ్రీకాంత్

**ఉలిక్కిపడ్డ పోలీస్ శాఖ**



తెలంగాణ స్టేట్ బ్యూరో రామారావు (శుభోదయం న్యూస్): హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీకాంత్ పేకాట కేసు బాధితుడు నుండి 15000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పని పట్టుకోవడం జరిగింది.

## వరంగల్ లో పర్యటించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

తెలంగాణ స్టేట్ బ్యూరో రామారావు (శుభోదయం న్యూస్):



తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు వరంగల్ జిల్లా పర్యటనలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావాలంటే మీరందరూ సైనికుల్లాగా పని చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చే నిధులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగం సాగర్ అలాగే నెక్కొండ మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి గడ్డల సతీష్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును శాలువాతో సత్కరించడం జరిగింది.

## బీర్కూర్ నూతన తహసిల్దార్ ను కలిసిన దామరంచ సర్పంచ్ బోయిన శంకర్

బీర్కూర్, మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



నూతనంగా బదిలీ పై వచ్చిన సవాయి సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి దామరంచ సర్పంచ్ బోయిని శంకర్. ఈ కార్యక్రమం లో డి.సి.సి కార్యదర్శి కాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు,ఉపసర్పంచ్ శంకర్,హైమద్, గౌస్,వీరేశం లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి భాద్యత

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ? 2026**

**బైక్ ర్యాలీ విజయవంతం**

**జగిత్యాల :** రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి భాద్యత అని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.జిల్లాలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ? 2026 బైక్ ర్యాలీని జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదన్నారు.వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్ సేఫ్టీ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## బీర్కూర్ ఎం.జె.పి లో స్వల్ప షార్ట్ సర్క్యూట్

బీర్కూర్(శుభోదయం న్యూస్):



బీర్కూర్ గ్రామం లోని మహాత్మా జ్యోతిభాపులే బాలుర పాఠశాల లో మధ్యానం ప్రాంతం లో ఓ గది లో సోలార్ ఇంవేటర్ వద్ద ఆకస్మికంగా ఏర్పడిన మంటలు గమనించిన ఉపాధ్యాయులు వెంటనే ఫైర్ సేఫ్టీ సిలిండర్స్ ఉపయోగించి మంటలను అదుపులోకి తీసుకోచ్చారు. అదృష్టవశాత్తూ గదిలో విద్యార్థులు లేరని ఎవరికి ఏ హాని జరగలేదని పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్ అన్నారు. ఈ సంఘటన తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ. పాఠశాలకు చేరుకుని ఘటన స్థలానికి పరిశీలించారు. ఓపెన్ వైర్లు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని ముందు ముందు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమం లో శివ, గాండ్ల సంతోష్,రమేష్,కృష్ణ లు ఉన్నారు.

## పదవి లేకున్న ప్రజాసేవలో

బీర్కూర్(శుభోదయం న్యూస్):



పదవి లేకున్న ప్రజాసేవలో ఉన్న బీర్కూర్ మండల నాయకుడు మియ్యాపురం శశికాంత్.బీర్కూర్ గ్రామానికి చెందిన ముస్లిం సయ్యద్ హుస్సేన్ ఇటీవల తన కూతురు వివాహం చెయ్యడం జరిగింది. వివాహనికి ఖర్చుకు కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ఆయన దృష్టికి తీసుకురావడంతో తనవంతుగా 6వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది అని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పరమేష్ పంతులు వార్డు సభ్యులు కోరిమే రఘు,కోర్రి ప్రశాంత్ యాదవ్,అరిగే భాస్కర్, యువకులు ఆవారి ప్రవీణ్,పృథ్వీ గౌడ్,అశోక్, ప్రశాంత్, విట్టల్, బాలకృష్ణ,సాయికుమార్ లు పాల్గొన్నారు.

## సద్భావన టౌన్ షిప్ లో ఘనంగా ముగ్గుల పోటీలు

ఘట్కేసర్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):




పోచారం సర్కిల్ పరిధిలోని సద్భావన టౌన్ షిప్ లో సద్భావన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సి 03 బ్లాక్ లో సాయంత్రం నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి బద్దం నరసింహా రెడ్డి స్పాన్సర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి మొదటి బహుమతి ₹5,000/- రెండో బహుమతి ₹2,500/- మూడో బహుమతి ₹1,500/ అందజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, నర్సింహారెడ్డి మరియు సద్భావన కమిటీ సభ్యులు, మరియు మహిళలు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి దారుల ద్వారా సహకార సంఘాల ప్రగతి

### జిల్లా సహకార అధికారి సి.మనోజ్ కుమార్

**జగిత్యాల :** రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి మరింత సులభతరం అవుతుందని జిల్లా సహకార అధికారి సి.మనోజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో ఎఫ్పీఓ (రైతు ఉత్పత్తి సంస్థ)లుగా ఎంపికైన జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కు సామర్థ్య పెంపుదల( కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్) ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న జగిత్యాల జిల్లాలో ఎఫ్పీఓ ల ద్వారా సహకార సంఘాలు రైతులకు చేరువ కావాలని సూచించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక అభివృద్ధి మార్పులకు శ్రీకారం చుట్టాలని ఎఫ్పీఓ లను కోరారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అనుసరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు కావలిసిన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అదేవిధంగా రైతులకు అవసరమైన విత్తనాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎఫ్పీఓ సభ్యత్వ నమోదు లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన రాయికల్ సొసైటీ పర్సన్ ఇన్ ఛార్జ్ సాయి కుమార్ గౌడ్, కార్యదర్శి రవి ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ కాకతీయ సహకార శిక్షణ సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎఫ్పీఓ ల ద్వారా జిల్లాలో రైతులకు జాతీయ స్థాయిలో మార్కెట్లు అందుబాటులో వస్తాయన్నారు. ఎఫ్పీఓ ల ఏర్పాటు లో జగిత్యాల జిల్లా రాష్ట్రం లో రెండో స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బుసరి శ్రీనివాస్,బీర్పూర్,రాయికల్ పాక్స్ మాజీ అధ్యక్షులు రాంచందర్ రావు, మల్లా రెడ్డి, ఇతర సంఘ సభ్యులు, సహకార శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆవరణ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహణ

**జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకురి శంకర్ ఆధ్వర్యంలో**

పెద్దపల్లి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్(శుభోదయం న్యూస్):



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్లో జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జననేత, టీపీసీసీ నాయకులు పెర్కశ్యామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు,యువత ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొనడం సాంప్రదాయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ గ్రామీణ కళలు, సంప్రదాయాలను పరిరక్షించే మహత్తర పండుగ అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అభినందించారు. కార్య క్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన జిల్లా అధి కారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## అమీన్పూర్ సర్కిల్కు పేరు మార్పు లేదా కనీసం కార్యాలయాన్ని రామచంద్రాపురానికి తరలించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ను కోరిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

రామచంద్రపురం: (శుభోదయం న్యూస్)




భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ ని మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న అమీన్పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ను రామచంద్రాపురం సర్కిల్గా పేరు మార్చాలని లేదా కనీసం సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రాపురానికి మార్చాలని కమిషనర్ గారికి విజ్ఞప్తి చేశారు. రామచంద్రాపురం ప్రాంతం ప్రధాన రహదారిపై ఉండటంతో పాటు, ఎంపీడీఓ కార్యాలయం, రవాణా సౌకర్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు, ముఖ్యంగా భారతి నగర్ డివిజన్తో పాటు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వృద్ధులకు జీహెచ్ఎంసీ సేవలు పొందడం మరింత సులభమవుతుందని కార్పొరేటర్ వివరించారు.ప్రస్తుతం అమీన్పూర్కు దూరప్రయాణం చేయాల్సి రావడం వల్ల ప్రజలు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రామచంద్రాపురంలో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత చేరువ అవుతుందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ హామీ ఇచ్చారని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.

## దశ దినకర్మలు పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు


అనంతగిరి(శుభోదయం న్యూస్):



మండల పరిధిలో ని వాయిల సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి గద్దె రామారావు తల్లి గద్దె కౌశల్య దశదినకర్మలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం గద్దె రామారావు తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరబోయిన సైదులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంటు వేణు,చాగంటి గోపి,కంటు సైదులు. తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లపై వాలిన విద్యుత్ తీగలను పరిశీలిస్తున్న సర్పంచ్ ధర్మతేజ

బీర్కూర్(శుభోదయం న్యూస్):



బీర్కూర్ గ్రామపంచాయతీ పోచారం కాలనీలో కొన్ని రోడ్లలో ఇండ్ల పైనుండి విద్యుత్ తీగలు వాలుతూ ఉన్నాయి అని ప్రతి వర్షాకాలం ఈ సమస్యలతో ఇబ్బందులు అవుతునై అని ఎర్థింగ్ వంటి సమస్యలు తలెత్తుతున్నాయి అని సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా కాలానికి వచ్చి సమస్య పరిశీలించారు. అనంతరం వారు విద్యుత్ జిల్లా అధికారికి ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు. వారు సానుకూలంగా స్పందించి స్థానిక అధికారులకు ఆదేశించారు వెంటనే ఈ సమస్యా పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో శివ యాదవ్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

